కదం తొక్కుతాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని గెలిపించుకుంటాం

కాంగ్రెస్ నేతల కుట్రలను ఛేదిస్తాం

చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించుకుంటామంటున్న బీసీ సంఘాల నాయకులు

చేవెళ్ల లోక్‌సభ పోరాట పథంలో కదం తొక్కుతామని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తామంటున్నారు. బీసీల దశ, దిశను మార్చి అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నారు. పార్టీలు, గుర్తులతో సంబంధం లేకుండా చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించి తీరుతామని ఘంటాపథంగా చెబుతున్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని, ఇప్పటివరకు ఓటు బ్యాంకుగానే చూసిన కాంగ్రెస్ వంటి పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు.

- రంగారెడ్డి, మే 8 (నమస్తే తెలంగాణ)

బీసీలు చైతన్యాన్ని చాటాలి..

- ఆలూరి కుమార్, మాజీ సర్పంచ్ ,ఎల్కగూడ, మొయినాబాద్

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైనది. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు చెట్టుకొకరు పుట్టకొకరు కావడంతో ఐక్యత కొరవడింది. బీసీలు ఎవరికి వారు చీలిపోవడంతో రాజ్యాధికారం దిశగా వెళ్లడం లేదు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీ నేత కాసానికి ఓటు వేసి గెలుపించుకుందాం.

హ్యాట్రిక్ విజయం..బీఆర్ఎస్‌దే..

- ఆలూరి రమేశ్, కుతుబుద్దీన్‌గూడ, మొయినాబాద్

చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. బీసీలు రాజకీయాల్లో ఎదిగేందుకు ఇది మంచి అవకాశం. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో పట్టం కట్టి బీసీల బాలాన్ని చూపాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ అగ్రవర్ణాల వారు రాజ్యాధికారాన్ని చేపడుతున్నారు. అందువల్ల ఇప్పుడు బీసీలందరూ ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన సత్తాను చాటాలి.

బీసీలు సంఘటితం కావాలి..

- పాలెమోని శ్రీలతాశ్రీహరి గూడూరు, కందుకూరు

బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి. ఆయనకు బీసీల సమస్యలు తెలుసు. అందువల్ల వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. బీసీలందరూ పార్టీలకతీతంగా సంఘటితం కావాల్సిన సమయం వచ్చింది. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తాను చాటుదాం.

జెండాలను పక్కనబెట్టాలి..

-పొన్న అంజయ్య, ఆకులమైలారం ,కందుకూరు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల ఎంపీ టికెట్ కేటాయించిన తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. వచ్చిన అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకుని..కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు తగిన గుణపాఠం చెప్పాలి. అందుకు బీసీలందరూ పార్టీలకతీతంగా.. జెండాలను పక్కనబెట్టి సంఘటితం కావాలి.

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తాం

- రమేశ్, మున్నూరు కాపు సంఘం నాయకుడు శంషాబాద్

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపించుకుని మన సత్తాను చాటుదాం. ఎన్నో ఏండ్ల తర్వాత బీసీ నేతకు చేవెళ్ల నుంచి పోటీ చేసే అవకాశాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కల్పించడం సంతోషకరం. అందువల్ల బీసీలందరం ఏకమై కాసానిని గెలిపించి మన సత్తా.. ఐక్యతను చాటుదాం..

కారు గుర్తుకు ఓటేయాలి..

-సురేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు శంషాబాద్

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ కేటాయించడం అభినందనీయం. 96 కులాలను ఏకతాటిపైకి తెచ్చిన బీసీ నేతకు పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించుకోవాలి. కాసానిని గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి.

సమస్యలు పరిష్కారమవుతాయి..

- విఠల్, పూలపల్లి గ్రామం, నవాబుపేట

బీసీలందరం ఐక్యంగా ఉండి ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కాసానిని గెలిపించి బీసీల ఐక్యతను చాటుదాం. ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌లో ఉంటే మన సమస్యలూ పరిష్కారమవుతాయి.

ఐక్యతను చాటాలి

పార్లమెంట్‌లో బీసీల గళాన్ని వినిపించాలంటే కచ్చితంగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలి. బీఆర్ఎస్ అధినేత బీసీ నాయకుడికి ఇచ్చిన అవకాశాన్ని బీసీ లందరం సద్వినియోగం చేసుకోవాలి. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. **- కృష్ణ, పూలపల్లి గ్రామం, నవాబుపేట మండలం**

బీసీ అభ్యర్థిని గెలిపిస్తాం..

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కొన్నేండ్లుగా అగ్రవర్ణాల వారు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. అలాంటి నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటి తీరుతాం. పార్లమెంట్‌లో బీసీల తరపున మాట్లాడే అవకాశాన్ని కాసానికి ఇవ్వాలి. **- సున్నల తిరుపతియ్య, కామునిపల్లి, కులకచర్ల**

కాసాని గెలుపు ఖాయం

నిస్వార్థంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. స్వలాభం కోసం పార్టీలు మారి, టికెట్లు తెచ్చుకున్నంత మాత్రాన ప్రజలు ఆదరిస్తారనుకోవడం అవివేకం. తప్పుడు మాటలు, వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే నాయకులకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారు. జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి.

- పరిగి అశోక్, చౌడాపూర్, కులకచర్ల

కాసానికి పూర్తి మద్దతు

బీసీల ఐక్యతతో చేవెళ్ల లోక్‌సభలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగుర వేస్తాం. బీసీల సత్తాను కాంగ్రెస్ పార్టీకి చూపుతాం. కులాలను కించపరిచేలా మాట్లాడటం, బీసీలను చిన్నచూపు చూస్తే సహించేదిలేదు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు పూర్తి మద్దతు ఇస్తాం.

-దొంతి శ్రవణ్ కుమార్, గంగారం, మాడాపూర్

కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం..

బీసీలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ లాంటి పార్టీలకు మన బలమేంటో చూపుద్దాం. అందరం ఏకమైతే దేనినైనా సాధించొచ్చు. కాసాని లాంటి నాయకుడు పార్లమెంట్‌లోకి వెళ్తే నిరుపేదల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీలందరూ కలిసికట్టుగా కాసాని జ్ఞానేశ్వర్ వెంటే ఉండాలి. బీసీ నాయకుడిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. **- సతీష్‌కుమార్ కొర్రర్, మియాపూర్**

బీసీల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

ఈ ఎన్నికలు బీసీల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. అందువల్ల ప్రతి బీసీ బిడ్డా ఆలోచించి ఓటు వేయాలి. బీసీలకు గుర్తింపు తెచ్చిన కాసానిని గెలిపించి మన ఐక్యతను చాటాలి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల టికెట్ కేటాయించడం గొప్ప విషయం. అందువల్ల పార్టీలకతీతంగా ఏకమై కాసానిని పార్లమెంట్‌కు పంపిద్దాం. **- అనంతయ్య, గొట్టిగఖుర్ధు, బషీరాబాద్.**

బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు ప్రాధాన్యమున్నది. ఆ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. కాసానిని గెలిపించి చరిత్ర సృష్టించాలి. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో పార్టీల నిర్ణయాల్లో మార్పు రావాలి. బీసీలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలంటే కాసాని గెలుపు ఒక్కటే మార్గం. ప్రతి బీసీ బిడ్డా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. కాసాని గెలుపు.. బీసీల ఐక్యతకు మలుపు కావాలి.

- అన్నపూర్ణ వైస్ ఎంపీపీ, బషీరాబాద్



ఖైరతాబాద్ నియోజకవర్గం, పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో చేపట్టిన రోడ్‌షోలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, పార్టీ నేతలు

అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉత్సాహంగా రోడ్‌షో

బంజారాహిల్స్,మే 8: నిరంతరం ప్రజల్లో ఉండే తనను ఎంపీగా గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి తెలంగాణ గళాన్ని పార్లమెంట్‌లో వినిపిస్తానని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వరకాలనీ, బంజారాహిల్స్ డివిజన్ల పరిధిలో పద్మారావు గౌడ్ భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మన్నెకవితా రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనేత విప్లవ్‌కుమార్‌లతో కలిసి రోడ్‌షో నిర్వహించిన పద్మారావుకు ఓటర్లు భారీ ఎత్తున స్వాగతం పలికారు. పంజాగుట్ట ప్రతాప్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, సుఖ్‌దేవ్ నగర్, గాంధీపురబస్తీ, ఉదయ్‌నగర్, ప్రేమ్‌నగర్, బంజారాహిల్స్ రోడ్ నం 12లోని ఎన్‌బీటీనగర్, ఎన్‌బీనగర్, తదితర బస్తీల్లో ఓపెన్ టాప్ జీపులో పద్మారావు గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కష్టాలు తెలిసిన తనను ప్రజలు ఆదరించారని, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో నిలబడాలని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఆంటూ ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి ఐదు గ్యారెంటీల పేరుతో ఓట్లు అడగడం సిగ్గుచేటు అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా గెలిచిన కిషన్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమిలేదన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

ప్రజల దీవెనలతో గెలుపు ఖాయం

బగ్గీఖాన బస్తీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హిమాయత్‌నగర్, మే 8: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని గర్వంగా చెబుతున్నారని మాజీ కార్పొరేటర్ హేమలతయా దవ్, బీఆర్ఎస్ సీనియర్‌నేత బాబుయాదవ్ తెలిపారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పద్మారావుగౌడ్ ప్రజల దీవెనలతో గెలుపొందడం ఖాయమన్నారు. బుధవారం బగ్గీఖాన, రాంకోఠి ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు. నేతలు కమల్, సంపత్, అనీష్ గంగపుత్ర, యాదగిరి, రామకృష్ణ, పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించండి : బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

జూబ్లీహిల్స్,మే 8 : కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేశామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపినాథ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ డివిజన్లలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిందని.. వ్యక్తిగతంగా ఎవరినీ లక్ష్యం చేసుకోలేద న్నారు. కేసీఆర్ విజన్‌తో అన్ని వర్గాలకు మేలు జరిగిందని.. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని.. ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాం గ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి అసలైన సంక్షేమాన్ని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. అందుకే నిత్యం పేద ప్రజల పక్షాన నిలిచే పద్మారావు గౌడ్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచిం అసలైన అభ్యర్థికి ఓటువేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. యూసుఫ్‌గూడలో మహిళ లు మాగంటి గోపినాథ్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టి మంగళహారతులతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామ ని దీవించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, కార్యదర్శి నర్సింగ్‌దాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ , పార్టీ నాయకులు

మణికొండలో బీఆర్ఎస్ కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు రామకృష్ణారెడ్డి, మల్లేశ్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లిలో అభ్యర్థి కాసానిని గెలిపించాలని కోరుతున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్, నేతలు

చేవెళ్లలో కాసాని విజయం తథ్యం

ముమ్మరంగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం..

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి..

మణికొండ, మే 8: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌లు అన్నారు. బుధవారం మణికొండ మున్సిపల్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు పాదయాత్రగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్‌లోని 1వ నంబర్ కారు గుర్తు బటన్‌పై నొక్కి అమూల్యమైన ఓటును కాసానికివేసి ఆశీర్వదిం చాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల రోడ్‌షోలతో ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కల్లబొల్లి వాగ్దానాలు చేస్తున్నాయని.. వాటిని ప్రజలు నమ్మవద్దు అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ పరిపాలనా దక్షతను ఒకమారు జ్ఞాపకం చేసుకొని కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్‌రావుచౌహాన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దోల్ కావ్యశ్రీరాములు, శైలజా వినోద్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, సీనియర్ నాయకులు సీతారందాస్, అందె లక్ష్మణ్‌రావు, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, గోరుకంటి విఠల్, గుట్టమీది నరేందర్, బండమీది మల్లేశ్, బాబుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి, మే 8: ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలంతా సిద్ధమైయ్యారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా బుధవారం డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటి కి తిరుగుతూ ఓటర్లను కలుసుకొని బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీచేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే బీసీల ముద్దుబిడ్డ కాసానికి మద్దతు తెలపాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు అన్ని మంచే జరిగిందన్నారు. ఇప్పుడు ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారన్నారు. అందుకే సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ఓటర్లంతా బీఆర్ఎస్‌వైపు ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైననాటి నుంచి ప్రజలకు ఇబ్బందులు ప్రారంభమైయ్యాయన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను అవస్థలకు గురిచేస్తుందన్నారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని భారీ మెజార్టీతో విజయం సాధించి గులాబీ జెండా ఎగరవేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, కొండల్‌ముదిరాజ్, శరణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు అందించి ఆదుకోవాలి..

ఖైరతాబాద్, మే 8 : సంచార జీవితాలు గడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తమకు రేషన్ కార్డులు అందించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గంగిరెద్దుల సంచార కులం వారి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జల్లెల నరసింహ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రేషన్ కార్డులతో పాటు తమ పిల్లలకు విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు ఆవుల ఎల్లయ్య, లక్ష్మయ్య, నర్సమ్మ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లానీటి నాణ్యత పరిశీలన..

బంజారాహిల్స్, మే 8: భారీ వర్షం కారణంగా నల్లా నీటిలో మురుగునీరు కలిసే ప్రమాదం ఉండడంతో జలమండలి అధ్వర్యంలో బుధవారం నాణ్యతా పరీక్షలు నిర్వహించారు. జలమండలి డివిజన్– 6 జనరల్ మేనేజర్ హరిశంకర్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ సెక్షన్ పరిధిలోని సింగాడికుంటతో పాటు పలు బస్తీల్లో పర్యటించి నల్లా నీటిలో క్లోరిన్ శాతాన్ని పరీక్షించారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

బంజారాహిల్స్,మే 8: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే.. కృష్ణానగర్‌లోని ఓ ఇంట్లో ఓ మహిళ గత కొంతకాలంగా వ్యభిచార గృహం నడిపిస్తున్నది. దీనిపై సమాచారం అందుకున్న వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. మైనర్ బాలికతో పాటు మరో ఇద్దరు యువతు లను పోలీసులు రక్షించారు. ఓ కస్టమర్‌ను అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. నిర్వాహకురాలు తనను 14ఏళ్లుగా పెంచుకుంటోందని, తనకు ఇష్టం లేకుండా వ్యభిచారంలోకి దింపిందంటూ బాలిక చెప్పింది. దీంతో నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

వివాహిత అదృశ్యం

మాధవి(ఫైల్)

శంషాబాద్ రూరల్, మే 8 : ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి లో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సంపంగి మాధవి (32) మంగళవారం రాత్రి పిల్లలు పడుకున్న తర్వాత బయటకు వెళ్లిపోయింది. తెల్లవారుజామున 3.40 నిమిషాల సమయంలో ఆమె కొడుకు నిద్రలేచి చూడగా తల్లి కనిపించలేదు. దీంతో తండ్రికిసమాచారం ఇచ్చారు. భర్త ప్రవీణ్ చుట్టు పక్కల వెతికినా ఫలితంలేకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పజ్జన్న గెలుపును కాంక్షిస్తూ...

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపును కాంక్షిస్తూ హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ కె. ప్రసన్నరామ్మూర్తి నేతృత్వంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమాజిగూడలోని బీఎస్‌మక్తా, హరి గేట్‌లో పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీ గెలిపించాలని ఓటర్లను కోరారు. **– ఖైరతాబాద్**

దేశవ్యాప్తంగా మొక్కజొన్నకు ఆదరణ

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి : ఐఐఎంఆర్ డైరెక్టర్ డా. హెచ్ఎస్ జాట్

వ్యవసాయ యూనివర్సిటీ, మే 8 : దేశవ్యాప్తంగా మొక్కజొన్నకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, తక్కువ పెట్టుబడితో ఎక